


# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 206 | పేజీలు 12 | వెల 4/- | ఆదివారం 27 జూలై 2025


# బ్రాండ్ ఏపీకి గ్లోబల్ బూస్ట్!



### సింగపూర్‌లో పెట్టుబడుల సాధనకు సీఎం చంద్రబాబు 5 రోజుల వ్యూహాత్మక పర్యటన

- 29 కీలక కార్యక్రమాలు.. సింగపూర్‌లో ఏపీ బ్రాండ్ ప్రదర్శన
- తెలుగు డయాస్పోరా, సింగపూర్ పారిశ్రామిక ప్రముఖులతో సమావేశాలు
- జీరో పావర్టీ, ఫిన్‌టెక్, పోర్ట్‌ల అభివృద్ధిపై ప్రధాన చర్చలు
- సింగపూర్ అధ్యక్షుడు, మాజీ ప్రధాని లీతో సీఎం భేటీలు
- విశ్వవ్యాప్త భాగస్వామ్యాలను లక్ష్యంగా చేయనున్న ఏపీ
- స్పోర్ట్స్ స్కూల్స్, మౌలిక సదుపాయాలపై అధ్యయనం
- ఏపీ అభివృద్ధికి రోడ్‌మాప్

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అంతర్జాతీయ పెట్టుబడుల నడకను వేగవంతం చేయాలని, బ్రాండ్ ఏపీని గ్లోబల్ వేదికలపై ప్రతిష్టాత్మకంగా నిలబెట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించిన సింగపూర్ పర్యటన... ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్‌కు కీలక మలుపుగా మారనుంది. ఐదు రోజుల పాటు జరగనున్న ఈ పర్యటనలో మొత్తం 29 ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటుండగా, తొలి రోజే తెలుగు డయాస్పోరా సమావేశం ద్వారా ప్రవాసాంధ్రుల మద్దతు, పెట్టుబడిదారుల ఆసక్తి సంపాదించేందుకు పటిష్ట వ్యూహం అమలు కానుంది. సింగపూర్ అధ్యక్షుడు, పారిశ్రామిక దిగ్గజాలు, అంతర్జాతీయ కంపెనీల సీఈఓలు, భారత హైకమీషనర్ లతో వరుస సమావేశాల ద్వారా ఐటీ, ఫిన్‌టెక్, పోర్ట్స్, మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్ వంటి రంగాల్లో అంతర్జాతీయ భాగస్వామ్యాలను నెలకొల్పే దిశగా రాష్ట్రం ముందుకెళ్తోంది. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు, నైపుణ్య అభివృద్ధి, జీరో పావర్టీ లాంటి అంశాలపై దీర్ఘకాలిక దృష్టితో ఈ పర్యటన నిర్వహించబడుతోంది.

# ప్రపంచ వేదికపై సీఎం చంద్రబాబు

### అపూర్వ స్వాగతం పలికిన తెలుగు ప్రజల



- సాంప్రదాయ నృత్యాలతో సీఎంకు ఘన స్వాగతం
- సింగపూర్‌లో ఆంధ్ర గర్జన
- ప్రపంచవేదికపై ఆంధ్ర గర్వం
- ప్రవాసాంధ్రుల ఉత్సాహానికి కేంద్రంగా సీఎం పర్యటన
- తెలుగు డయాస్పోరా ఆత్మీయతకు ప్రతీక
- సీఎంకు మంగళ హారతులతో స్వాగతం
- చంద్రబాబు రాకతో తెలుగు కుటుంబాల్లో ఉత్సాహం

**సింగపూర్, జూలై 27(ఎల్లో సింగం):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ చేరుకున్నారు. ఇవాళ్టి నుంచి ఐదు రోజుల పాటు సీఎం సింగపూర్ లో పర్యటించనున్నారు. సింగపూర్ కు చేరుకున్న సీఎంకు స్థానిక తెలుగు ప్రజలు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి తాను బసచేసే హెూటల్ కు చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రుల బృందానికి స్థానిక తెలుగు కుటుంబాలకు చెందిన వారు స్వాగతం పలికారు. సీఎంకు స్వాగతం పలికేందుకు సంప్రదాయ వస్త్రధారణలో తెలుగు కుటుంబాలకు చెందిన మహిళలు తరలి వచ్చారు.. హారతులు



పట్టారు. చిన్నారులు కూచిపూడి నృత్యాలతో స్వాగతించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఆయన బస చేస్తున్న హెూటల్ ప్రాంగణంలో తెలుగు కుటుంబాల సందడి నెలకొంది. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 29 కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇవాళ మధ్యాహ్నం తెలుగు డయాస్పోరా సమావేశానికి సీఎం, మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ లు హాజరు కానున్నారు.

### గత ప్రభుత్వ నిర్లక్ష్యమే విజయవాడ డ్రెయినేజీ
# సమస్యలకు కారణం

- డ్రెయిన్లపై ఆక్రమణల తొలగింపు ఆదేశాలు
- ఇళ్లను కోల్పోతే టిడ్కో గృహాలు
- వర్షాకాలానికి ముందు పనుల పూర్తి లక్ష్యం
- బుడమేరు నిర్ణయం టెక్నికల్ కమిటీపై ఆధారితం





Contact Us 99490 93032 యెల్లో సింగం ప్రింట్ మీడియా

# బ్రాండ్ ఏపీకి గ్లోబల్ బూస్ట్!

## సింగపూర్‌లో పెట్టుబడుల సాధనకు సీఎం చంద్రబాబు 5 రోజుల వ్యూహాత్మక పర్యటన

- ❑ 29 కీలక కార్యక్రమాలు.. సింగపూర్‌లో ఏపీ బ్రాండ్ ప్రదర్శన
- ❑ తెలుగు డయాస్పోరా, సింగపూర్ పారిశ్రామిక ప్రముఖులతో సమావేశాలు
- ❑ జీరో పావర్టీ, ఫిన్‌టెక్, పోర్ట్‌ల అభివృద్ధిపై ప్రధాన చర్చలు
- ❑ సింగపూర్ అధ్యక్షుడు, మాజీ ప్రధాని లీతో సీఎం భేటీలు
- ❑ విశ్వవ్యాప్త భాగస్వామ్యాలను లక్ష్యంగా చేయనున్న ఏపీ
- ❑ స్పోర్ట్స్ స్కూల్స్, మౌలిక సదుపాయాలపై అధ్యయనం
- ❑ ఏపీ అభివృద్ధికి రోడ్‌మాప్



**అమరావతి, జూలై 26(ఎల్లో సింగం):** రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడం, బ్రాండ్ ఏపీ ప్రమోషన్ లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు బృందం సింగపూర్‌లో పర్యటించనుంది. శనివారం రాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం... జూలై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఘీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజులపాటు సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు సింగపూర్‌లో పర్యటించనున్నారు. 27 ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న సీఎం చంద్రబాబు బృందం... పర్యటనలో తొలి రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఓవిస్ ఆడిటోరియంలో జరిగే తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు. సమావేశానికి సింగపూర్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ తదితర దేశాలనుంచి తెలుగు పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజరవుతారు. ఏపీ ఎన్నార్టీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 'తెలుగు డయాస్పోరా'కు దాదాపు 1,500మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు భారత్‌తో పాటు వివిధ దేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించడంపై సమావేశంలో చర్చించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా చేయటం, ఏపీనుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా యువతకు ఉద్యోగావకాశాల కల్పనవంటి అంశాలపై తెలుగు డయాస్పోరా సమావేశం దృష్టి సారించనుంది. అలాగే తెలుగు డయాస్పోరా వేదికనుంచి జీరో పావర్టీ మిషన్‌లో భాగమైన పీ-4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు.

### తొలిగంటనుంచే పారిశ్రామికవేత్తలతో భేటీ

సింగపూర్‌కు చేరుకున్న అనంతరం తొలి గంటనుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామికవేత్తలు, సింగపూర్‌లో భారత హై కమిషనర్‌లతో వరుసగా భేటీ కానున్నారు. విమానాశ్రయం నుంచి బస చేసే హొటల్‌కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అవుతారు. అనంతరం 11:30కు సింగపూర్‌లోని ప్రముఖ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ తన్ శ్రీ డాటో ఏకె నాథన్‌తో పెట్టుబడుల అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం భారత హైకమిషనర్ నివాసంలో విందు సమావేశానికి ముఖ్యమంత్రి హాజరవుతారు.

### పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అధ్యయనం

పర్యటనలో రెండో రోజు జూలై 28న సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై అధ్యయనం కోసం సింగూర్‌లోని బిడదారి ఎస్టేట్‌ను ముఖ్యమంత్రి బృందం సందర్శించనుంది. సస్టైనబుల్ అర్బన్ డెవలప్‌మెంట్‌పై నిర్వహించే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులోనూ సీఎం బృందం పాల్గోనుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా సింగపూర్ నిర్మించిన స్పోర్ట్స్ స్కూల్‌ను కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సందర్శించనున్నారు. పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఎకో సిస్టం తదితర అంశాలనూ పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు బృందం టువాస్ పోర్టులో పర్యటించనుంది. పెట్టుబడిదారులతో నెట్‌వర్కింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ -సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షో కార్యక్రమంలోనూ మ్యుమంత్రి పాల్గొంటారు.

### సింగపూర్ బిజినెస్ లీడర్లతో భేటీలు

ముఖ్యమంత్రి బృందం జూలై 29న ఏఐ సింగపూర్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, కేప్పెల్, జీఐసీలాంటి ప్రముఖ సంస్థలతో వరుసగా భేటీ కానుంది. ఐటీ, ఫిన్‌టెక్ బిజినెస్ రౌండ టేబుల్‌లో 10కి పైగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై చర్చలు జరుపనున్నారు. అనంతరం సింగపూర్ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. అలాగే సింగపూర్ మాజీ ప్రధాన మంత్రి లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశమవుతారు. సింగపూర్‌లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐలాండ్ సందర్శించి పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌పై అధ్యయనం చేస్తారు. అలాగే సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో పోర్టులు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు.
రాష్ట్రంలో పెట్టుబడుల కోసం చర్చలు, సమావేశాలు నాలుగో రోజు పర్యటనలో భాగంగా జూలై 30న సీఎం కేపిటా ల్యాండ్, సుమితోమో మిట్సుయి బ్యాంక్, టెమసెక్ సంస్థలతో సమావేశమవుతారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ కానున్నారు. జూలై 31న సింగపూర్ హోం మంత్రి కె షణ్ముగంతోపాటు స్థానిక ప్రతినిధులతో సమావేశం కానున్న సీఎం.. అదేరోజు రాత్రి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు.

## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**పనాజీ, జూలై 27(ఎల్లో సింగం):** గోవా గవర్నర్‌గా గాపూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణస్వీకారోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ముందు, గోవాలోని హొటల్ తాజ్‌లో అశోక్ గజపతిరాజుతో కలిసి స్పీకర్ అయ్యన్నపాత్రుడు అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు కూడా ఆయనతో పాటు ఉన్నారు.





## అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి లోకేష్

గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్, అశోక్ గజపతిరాజును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంతుతో కూడా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆయన సైతం లోకేష్ ఆత్మీయంగా అభినందించారు. గోవాలో జరిగిన ఈ వేడుక, రాష్ట్రాల మధ్య స్నేహబంధానికి ప్రతీకగా నిలిచింది.












# ఓ వైపు పేదరిక నిర్మూలన.. ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి

- ఇదే నినాదంతో అందరం కష్టపడి పని చేద్దాం
- అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు
- ధర్మవరంలో పీ4, విజన్ -2047పై కీలక సమావేశం
- పేరూరు జలాశయంకు నీరందించాలన్నదే లక్ష్యమన్న ఎమ్మెల్యే సునీత



**రాప్తాడు, జూలై 26(ఎల్లో సింగం):** రాప్తాడు నియోజకవర్గంలో ఓ వైపు పేదరిక నిర్మూలన చేస్తూ.. ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా పని చేద్దామని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో పీ4, రాప్తాడు నియోజకవర్గం స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ రామమోహన్, ఆర్డీఓ మహేష్ తో పాటు నియోజకవర్గ ఎంపీడీఓలు, ఎమ్ఆర్ఓలు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ఇందులో అత్యంత ప్రధాన్యతగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పేరూరు రిజర్వాయర్ వరకు 54 కి.మీ.ల సాగునీటి కాలువ, సోమరవాండ్ల పల్లి రిజర్వాయర్ నిర్మాణం ముఖ్యమైందన్నారు. గత ప్రభుత్వంలో ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల పరిధిలో 1011.08 ఎకరాల భూమిని సేకరించగా ఇందులో కేవలం 95.16 ఎకరాలకు 5.20 కోట్ల రూపాయలు రైతులకు అందిందని.. మిగిలిన 915.92 ఎకరాలకు నేటి ధరల ప్రకారం చెల్లించాల్సి ఉందన్నారు. చెన్నేకొత్తపల్లి, పులేటిపల్లి, నాగసముద్రం గ్రామాల మధ్యలో రైతులకు చెందిన, ఎలాంటి పంటలు సాగు చేయని సుమారు 4 వేల ఎకరాల బీడు భూములున్నాయని.. ఈ భూముల్లో హార్టీకల్చర్ హబ్ లేక సోలార్ హబ్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కనగానపల్లి మండలంలో సోలార్ మరియు పవన విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. కనగానపల్లి మండలం, దాదులూరు గ్రామం, జాతీయ రహదారి సమీపంలో సుమారు వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని.. వాటిలో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోరుచిక్కుడు పరిశ్రమకోసం నిర్మించిన నిర్మాణాలను ఉపయోగంలోకి తేవాలని, రామగిరి బంగారు గనులను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పించడం, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో నెలకొన్న తీవ్ర త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఒక ప్రత్యేక త్రాగునీటి పథకాన్ని మంజూరు చేయాల్సి ఉందన్నారు. రాప్తాడు ఆటో నగర్ నందు మౌలిక సదుపాయాలు కల్పించాలని, పండమేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, నడిమివంక రక్షణ గోడ నిర్మించేలా, రైతులకు, చేతి వృత్తుల వారికి ఉపయోగపడేలా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలను వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శులను గుర్తించాల్సి ఉందన్నారు. నియోజకవర్గానికి చెందిన చాలా మంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని అలాంటి వారికి కార్యక్రమాన్ని వివరించి.. పేద కుటుంబాల ఉన్నతి కోసం పని చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# విజయవాడ డ్రైయినేజీ సమస్యలకు పరిష్కారం

## - గత ప్రభుత్వ నిర్లక్ష్యమే నేడు ఇబ్బందులకు కారణం: మంత్రి నారాయణ

- **డ్రెయిన్లపై ఆక్రమణల తొలగింపు ఆదేశాలు**
- **ఇళ్లను కోల్పోతే టిడ్కో గృహాలు**
- **వర్షాకాలానికి ముందు పనుల పూర్తి లక్ష్యం**
- **బుడమేరు నిర్ణయం టెక్నికల్ కమిటీపై ఆధారితం**



**విజయవాడ, జూలై 26(ఎల్లో సింగం):**
గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల విజయవాడ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు..నగరంలో డ్రెయిన్ల నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం మధ్యలో నిలిపివేయడంతో వర్షపు నీరు బయటకు వెళ్లకుండా అనేక సమస్యలు వస్తున్నాయన్నారు.విజయవాడ నగరంలో అవుట్ ఫాల్ డ్రెయిన్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.అవుట్ ఫాల్ డ్రెయిన్ల ఆక్రమణలతో ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయన్నారు మంత్రి..డ్రెయిన్లను ఆక్రమించడంలో వర్షపు నీరు నిల్వ ఉండిపోయి సమస్యలు వస్తున్నాయని అన్నారు..డ్రెయిన్ల ఆక్రమణలను వెంటనే మార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు...శనివారం విజయవాడ లో మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన చేసారు..

శనివారం ఉదయం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు మంత్రి.గుణదల పుల్లేటికట్ట,దర్శిపేట,పకీరు గూడెంలో అవుట్ ఫాల్ డ్రెయిన్లు,బెంజిసర్కిల్ ఫ్లైఓవర్ దిగువన వర్షం నీరు నిల్వ ఉండే ప్రాంతాలతో పాటు ఆటోనగర్ లోని వీఎంసీ శాటిలైట్ స్టేషన్ ను మంత్రి నారాయణ పరిశీలించారు...కొన్ని చోట్ల డ్రెయిన్లు వెడల్పుగా ఉండగా...మరికొన్ని చోట్ల ఇరుకుగా ఉండటంపై అధికారులను వివరణ అడిగారు మంత్రి..మరికొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు ప్రహరీగోడలను అవుట్ ఫాల్ డ్రెయిన్ల ను ఆక్రమించి నిర్మించడాన్ని గుర్తించారు..అవుట్ ఫాల్ డ్రెయిన్లు ప్రవాహానికి ఇబ్బందిగా మారిన అక్రమ కట్టడాలు తొలగించాలని వీఎమ్‌సీ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసారు.

విజయవాడ సిటీలో వర్షపు నీరు బయటికి వెళ్లేలా డ్రైనేజీల నిర్మాణానికి 2014 -19 మధ్య కాలంలో 500 కోట్లతో పనులు ప్రారంభించి 55 శాతం పూర్తిచేసామన్నారు...అయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రారంభించాం.ఆ పనులను నిలిపేసింది...దీంతో వర్షపు నీరు సిటీలో నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి ఎదురవుతుంది..మరోవైపు చాలాచోట్ల డ్రెయిన్లు ఆక్రమణకు గురయ్యాయి...10 అడుగులు ఉండాల్సిన చోట డ్రెయిన్లు 2 అడుగులు మాత్రమే ఉన్నాయి..ఇలాగైతే నీరు బయటకు ఎలా వెళ్తుందన్నారు మంత్రి...అందుకే

ఆక్రమణలను మార్కింగ్ చేసి డ్రెయిన్లు వెడల్పు చేయాలని కమిషనర్ ను ఆదేశించాను...ఆక్రమణలు ఉన్న చోట స్థానిక ప్రజాప్రతినిధులు వారితో మాట్లాడతారు..ఎవరైనా ఇళ్లు కోల్పోతుంటే వారికి టిడ్కో ఇళ్లు కేటాయిస్తాం..పేదలను ఇబ్బంది పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదని...కానీ ప్రజల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.వీఎంసీ,సీఆర్డీయే నిధులతో విజయవాడలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు చేస్తామన్న మంత్రి....సెప్టెంబర్ నుంచి పనులు ప్రారంభించి 6 నెలల్లో పూర్తి చేసి వచ్చే వర్షాకాలం నాటికి విజయవాడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

బుడమేరు ఆక్రమణలపై త్వరలో నిర్ణయం..

బుడమేరు ఆక్రమణల పై ఇరిగేషన్ శాఖ సాంకేతిక కమిటీ నియమించిందని...ఆ కమిటీ త్వరలో నివేదిక ఇస్తుందన్నారు..అయితే బుడమేరు ను వెడల్పు చేయడమా....లేక గట్లు ఎత్తు పెంచడమా అనే దానిపై కూడా టెక్నికల్ కమిటీ పరిశీలిస్తుందన్నారు...విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్,విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ ఎం ధ్యానచంద్ర,వీఎంసీ చీఫ్ ఇంజినీర్ శ్రీనాధ్ రెడ్డి,ఇతర ఇంజినీర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిశ

## మత్తు వ్యసనాలకు చెక్ - మానవ సంబంధాలపై స్పష్టత



**మంగళగిరి, జూలై 26(ఎల్లో సింగం):**
యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై చిన్నకాకాణి జడ్పీ హై స్కూల్, శ్రామిక నగర్‌లోని బిఎన్ఆర్ మున్సిపల్ హై స్కూల్‌లో శనివారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు.

అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# ఓల్డ్ టౌన్ మార్కెట్ ను పీపీపీ మోడల్ లో పునర్నిర్మాణం చేస్తాం

**-సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-కార్యక్రమంలో పాల్గొన్న అబ్జర్వర్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ**

**-మార్కెట్ విషయంలో వైసీపీ నేతలు హామీ ఇచ్చి మాట తప్పారన్న ఎమ్మెల్యే**



అనంతపురంఎల్లో సింగం న్యూస్

అనంతపురం నగరంలోని ఓల్డ్ టౌన్ మార్కెట్ ను పిపిపి మోడల్ లో పునర్నిర్మానం చేయబోతున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో మార్కెట్ విషయంలో మాట ఇచ్చి తప్పారని ఇప్పుడు ఆ మార్కెట్ ను ఆధునికరించే బాధ్యతలను తీసుకున్నట్లు చెప్పారు. ఆయన ఇవాళ నగరంలోని 12వ డివిజన్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అబ్జర్వర్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు ఎంత మేర అందాయి..నగరంలో అభివృద్ధి పై ప్రజాస్పందనను తెలుసుకున్నారు. గత ఐదేళ్లలో మా ఇంటి వద్దకు ఏ నాయకుడు రాలేదని.. మా సమస్యల గురించి పట్టించుకోలేదన్నారు. తొలిసారి మా ఇంటి వద్దకు వచ్చి పలకరిస్తున్నారంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు మాకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని ఇప్పటికే మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్ లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని పాఠశాలల ప్రారంభం రోజే తల్లికి వందనం పథకాన్ని ఇచ్చారన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చేసిన అప్పులను చెల్లిస్తూ ఏడాదిలోని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. ఏడాదిలోనే 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు, 8.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. గతంలో అమరావతితో మూడుముక్కల ఆటాడుకున్నారని విమర్శలు చేశారు. ఇప్పుడు 40 వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. 2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అనంతపురం నగరంలో తొలి ఏడాదిలోనే 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించామన్నారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ జనబలం బాబా, 12 వ డివిజన్ నాయకులు మాజీ కార్పొరేటర్ రంగాచారి, కరిముల్లా, బాలా, మల్లి, ప్రభాకర్, మౌల, నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, సింగవరం రవి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, కార్పొరేటర్ బాలాంజినేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, సరళ, పావురాల శేఖర్, డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు గోళ్ళ సుధాకర్ నాయుడు, టిఎన్టియుసి నగర అధ్యక్షుడు పూల భాష, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వడ్డే భవాని, బండి కాశీ విశ్వనాథ్, లక్ష్మీ నాయుడమ్మ, చరిత, ఇస్మాయిల్, కంతాదేవి, శ్రీనివాస్ గౌడ్, ఆటో హబ్ దాదు, రమాదేవి, కట్టుబడి బాబాజీ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నందిగామలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ: ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.





నందిగామ టౌన్ : జూలై 26 ఎల్లో సింగం

నందిగామ పట్టణం, కాకాని నగర్‌లోని తన కార్యాలయంలో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి నియోజకవర్గంలోని 36 మంది లబ్ధిదారులకు 16 లక్షల 30 వేల 815 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తూ కూటమి ప్రభుత్వం అద్వార్షణీయ కార్యక్రమాలను చేపడుతున్నదని కొనియాడారు.ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని సౌమ్య పేర్కొన్నారు.సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని ఆమె వివరించారు.

ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సహాయం వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా పేదల ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్న కోటమీ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## అనంతపురంకి దగ్గుపాటి లాంటి ఎమ్మెల్యే చాలా అవసరం

**- ప్రజలంతా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

**- ఎమ్మెల్యేతో కలిసి తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న సోమిశెట్టి**

**-సుపరిపాలన కార్యక్రమంలో పార్లమెంట్ లోనే అనంతపురం నెంబర్ -1**

**-రాష్ట్రంలో జరిగిన అవినీతికంతా బాస్ జగన్ రెడ్డేనన్న సోమిశెట్టి**



అనంతపురం ఎల్లో సింగం న్యూస్

అనంతపురం లాంటి నగరానికి దగ్గుపాటి ప్రసాద్ లాంటి ఎమ్మెల్యే చాలా అవసరమని నియోజకవర్గ పార్టీ సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్, కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటశ్వర్లు అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో కలిసి ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. సుపరిపాలన కార్యక్రమంలో పార్లమెంటులోని అనంతపురం నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా నిలిపారని అన్నారు. పార్టీ కోసం ప్రజల కోసం ఎమ్మెల్యే దగ్గుపాటి ఎంతో కష్టపడుతున్నారని ప్రజలకు ఏం చేయాలి, నగరాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్న తపన ఆయనలో కనిపిస్తుందన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఏర్పడిందని మాకోసం పనిచేసే ముఖ్యమంత్రి వచ్చాడన్న అభిప్రాయం ప్రజల్లో కనిపిస్తోందన్నారు. కానీ జగన్ రెడ్డి మాత్రం రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తూ అగ్నిగుండంలా చేయాలని చూస్తున్నారన్నారు. మిథున్ రెడ్డి లిక్కర్ కేసులో అరెస్టు అయ్యాడని రాష్ట్రంలో జరిగిన అవినీతికంతా జగన్ రెడ్డి బాస్ అని అన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా అవినీతికి పాల్పడ్డారని అతన్ని చచ్చే వరకు జైల్లోనే ఉంచాలని సోమిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



అవనిగడ్డ :జులై 26::ఎల్లో సింగం న్యూస్

అవనిగడ్డ గ్రామంలోని ఒకటవ వార్డు సింహాద్రి కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరించి పథకాల అమలులో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం అని ప్రజలకు తెలుగుదేశం నేతలు స్పష్టం చేశారు సంవత్సరం కాలంగా కూటమి ప్రభుత్వం పాలన చేపట్టి ఎంతగానో అభివృద్ధి సాధించిందని రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్య లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో పేదల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నేతలు అన్నారు.ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్రా సుధాకర్, పర్చూరి దుర్గాప్రసాద్, బండే రాఘవ, మండలి రామ్మోహన్ రావు,కంచర్ల ఆనంద్ , బచ్చు హనుమాన్,మెరుగు సోమిరెడ్డి, నాగిడి రాంబాబు, బచ్చు కృష్ణారావు, అడపా నాగరాజు, జటావత్తు శ్రీను, గాలం శ్రీను,అడపా సుబ్బయ్య, కమ్మిలి సుబ్రమణ్యం,నందూరి రమేష్,నందూరి సాంబయ్య,జరుగు రాంప్రసాద్,జరుగు నరేష్,జరుగు చిన్ని ముళ్ళపూడి పోతురాజు,ముళ్ళపూడి నాగేశ్వరరావు,ముళ్ళపూడి ప్రశాంత్ కుమార్,వేల్పుల నాగులు,దొంతుబోయిన శ్రీను,ఆవుల కిరణ్,ఆవుల చైతన్య,గాలం లంకబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ రిజర్వేషన్ బిల్లు పాస్ చేయాలి - యలగాల నూకానమ్మ యాదవ్



**విజయవాడ (ఎల్లో సింగం) జులై 26**
జాతీయ బిసి సంక్షేమ సంఘంఆంధ్రప్రదేశ్ ఇంచార్జి యలగాల నూకానమ్మ యాదవ్ గారి సారధ్యంలో ఎన్టీఆర్ జిల్లా ఎంపీ కేశినేని శివనాథ్ గారి చేతులు మీదగా,"చలో ఢిల్లీ" పోస్టల్ ఆవిష్కరణ జరిగింది, ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో బిసి అభివృద్ధి కీ తెలుగుదేశం పార్టీ తను కట్టుబడి ఉంటామని ఢిల్లీలో అంతర్ మంతర్ వద్ద నూకానమ్మ గారు నాగేశ్వరరావు గారు సారధ్యంలో జరిగే చట్ట సభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేయాలి అని అందులో మహిళలకు సబ్ కోట కల్పించాలని చేసి ఉద్యమానికి తను మద్దతు అని చెప్పారు,ఈ సందర్భంగా నూకానమ్మయాదవ్ మాట్లాడుతూ సామాజిక అభివృద్ధి కోసం బీసీలను చైతన్యమవాలి బీసీల ఆత్మగౌరవంతో జీవనం సాగించాలంటే మొదటిగా బీసీలంతా ఒక్కటవ్వలి,బీసీ కులాలన్నీ ఒకటే అనే భావన కలగాలి బీసీ లో ఎన్ని కులాలు ఉన్నా బీసీలంతా ఒకటే జాతి అని మనమందరం ప్రతిజ్ఞ చేయాలి,ఇలా జరగాలంటే బీసీలంతా చైతన్యమై తమ బిడ్డలను చదివించాలి చైతన్యఅనేది చదువు ద్వారానే జరుగుతుంది. చదువు ద్వారా ఉద్యోగ%శీ%, ఉద్యోగం ద్వారా ఆర్థిక అభివృద్ధి, అభివృద్ధి ద్వారా రాజ్యఅధికారం సాధ్యం అవుతుంది, రాజ్యాధికారం దగ్గరావాలంటే సామాజికంగా అధిక రంగాలలో బీసీలు బలోపేతం అవ్వాలి, సమాజంలో బీసీలు విలువలు ఇచ్చుకొని పేరు ప్రతిష్టలు తేచ్చుకొనేవిధం గా అడుగులు వేయాలని నూకనమ్మ యాదవ్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కన్నిశెట్టి లక్షణరావు గారు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నిమ్మ భాను ప్రకాష్ యాదవ్ గారు,పిల్లా శ్రీనివాసరావు గారు,మరక శ్రీనివాసరావు గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరంకి వీరస్వామి గారు, యూత్ అధ్యక్షులు కుట్టి గారు,జిల్లా కార్యదర్శి దుర్గరావు గారు, తిరుపతిరావు గారు, రూపేష్ గారు, రాష్ట్ర కార్యదర్శి మోహన్ గారు,సూర్య నారాయణ గారు,నాగశ్రీను గారు,లక్ష్మణరావు గారు, అనేకమంది బీసీ నాయకులు అనేకమంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే లలిత కుమారి

**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 26 :-**
శృంగవరపుకోట నియోజకవర్గం ఎల్కోట మండల కేంద్రంలో గల టిడిపి క్యాంప్ కార్యాలయంలో శనివారం ఉదయం శృంగవరపు కోట శాసనసభ్యురాలు కోళ్ల కుమారి పదిమంది లబ్ధిదారులకు సుమారు పది లక్షల 45 వేల రూపాయల పైచిలుకు సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ పేదలకు వైద్యం పెను భారం కాకూడదనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందగా ఇబ్బంది పడుతున్న వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు

1. ములగపాక జోగేశ్వవరావు రూ.50,250 /-
2. గుల్ల వెంకటరావు రూ.5,04,985 /-
3. షేక్ షాజీధా రూ.2,56,000/-
4. గనివాడ శ్రీను రూ. 43200 /-
5. గునూరు సరోజినీ, రూ. 1,53,930/-
6. బొడ్డు నరసింహ, రూ.36,311 /-

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీస్.నాయుడు, మాజీ జెడ్పిటీసీ కోళ్ల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ రత్నాజీ, గొంప దుర్గా ఉమేష్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...లి





## రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎన్నికైన రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి



**రంపచోడవరం జూలై 26 ఎల్లో సింగం (ప్రతినిధి):**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ చైర్ పర్సన్ గా రంప చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ని నియమించడం జరిగింది. ఈ సందర్భం గా నియోజవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి విజయభాస్కర్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయ్ భాస్కర్ ని రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ కమిటీ చైర్మన్ పర్సన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఐటి విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

## బిజెపి కార్యదర్శి జగదాభి మునీశ్వరికి ఘన సన్మానం తిరుపతి క్షత్రియ సోదరులచే సత్కారం

**తిరుపతి, జూలై 26/ఎల్లో సింగం**
భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శిగా నియామకమైన జగదాబి మునీశ్వరిని శనివారం సాయంత్రం మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ప్రాంగణంలో స్థానిక క్షత్రియ సోదరులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మునీశ్వరి మాట్లాడుతూ ఆధ్యాత్మికతను పెంపొందించే దిశగా శ్రీరామ రాజ్య స్థాపనకై హిందూ భావజాలాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, యూపీ ముఖ్యమంత్రి వర్యులు యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు ఆమెకు సూచించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని క్షత్రియ సోదరులు అభినందించారు ఈ కార్యక్రమంలో రుక్మాంగదరాజు, గిరిధర్ వర్మ, చంగముని రాజు, శేఖర్ రాజు, జివిఆర్, వెంకట మునిరాజు, మాధవ రాజు, నవీన్ వర్మ, బాలకృష్ణమరాజు, చరణ్ రుద్రరాజు,సుందర కుమార్ రాజు,లోకనాథరాజు పాల్గొన్నారు.



## ప్రతి శనివారం "అన్న ఎన్టీఆర్ గారికి "నివాళులు అర్పిచడం లో భాగంగా!



## ఎమ్మెల్యే పులివర్తి నానిని పరామర్శించిన బిజెపి నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి,సి.పి.యమ్ నాయకుడు కందారపు మురళి

**పాకాల, జూలై 26/ఎల్లో సింగం**
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి, దివంగత శ్రీమతి పులివర్తి లక్ష్మీ భారతి నివాళులర్పించేందుకు పాకాల మండలం,అదేనపల్లి పంచాయతీ పులివర్తివారిపల్లి గ్రామానికి చేరుకున్న బిజెపి నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి,సి.పి.యమ్ నాయకుడు కందారపు మురళి.పులివర్తి లక్ష్మీ భారతి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన బిజెపి నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి,సి.పి.యమ్ నాయకుడు కందారపు మురళి. అనంతరం, పులివర్తి నాని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన బిజెపి నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి,సి.పి.యమ్ నాయకుడు కందారపు మురళి.



## ఢిల్లీ ఏపీ భవన్ లో రెండు రోజుల పాటు హరిహర వీరమల్లు చిత్ర ప్రదర్శన

**అమరావతి,26/ఎల్లో సింగం**
దేశ రాజధాని ఢిల్లీలో నిత్యం బిజీ జీవితం గడుపుతున్న తెలుగు అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతోపాటు వివిధ రంగాల్లో విధులు నిర్వర్తిస్తున్న తెలుగు వారి కోసం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు నటించిన హరిహర వీరమల్లు చిత్రాన్ని రెండు రోజుల పాటు ఏపీ భవన్ లో ప్రదర్శిస్తున్నారు. వారాంతపు సెలవు దినాలు అయన శని, ఆదివారాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో రెండు షోలు వేస్తున్నట్టు ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ శ్రీ లవ్ అగర్వాల్ ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వంలో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న తెలుగు వారి కోసం ఢిల్లీలో స్థిరపడిన తెలుగు వారి కోసం చిత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. శనివారం రాత్రి 7 గంటలకు మొదటి షో వేయగా ఆడిటోరియం ప్రేక్షకులతో నిండిపోయింది. 27వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు మరో షో వేయనున్నారు. ప్రేక్షకుల నుంచి చక్కటి స్పందన లభించింది.

# త్వరలోనే పార్టీ నూతన కమిటీలను ప్రకటిస్తాం-ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**-పరిశీలకులతో కలిసి ఇవాళ పార్టీ కార్యాలయంలో సమావేశం**

**-కమిటీలపై తుది కసరత్తు దాదాపు పూర్తైందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ అనుబంధ కమిటీలు, నగర కమిటీల ఎంపిక పై అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ సంస్థగత ఎన్నికల పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అనంతపురం నియోజకవర్గ టిడిపి పార్టీ అబ్జర్వర్ లక్ష్మీనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఇప్పటికే కొన్నింటిపై నిర్ణయం తీసుకున్నప్పటికీ కొన్ని చోట్ల ఎక్కువ మంది పోటీ ఉన్నారు. గత ఐదేళ్లుగా పార్టీ కోసం ఎవరెవరు కష్టపడ్డారు గత ఎన్నికల్లో ఎవరు పని చేశారు.. పార్టీ సభ్యత్వ నమోదు, ప్రస్తుతం సుపరిపాలన కార్యక్రమంలో ఎవరెవరు యాక్టీవ్ గా పాల్గొంటున్నారు వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు ఉంటాయన్నారు. ఇందులో తన గెలుపు కోసం పని చేసినా పని చేయకపోయినా.. గత ఐదేళ్లలో పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అలాగే ఇటీవల పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో ఎలా పని చేశారన్నది కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ తుదిదశకు వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న,



తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సైఫుద్దీన్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సరళ, టిడిపి ఆర్యవైశ్య నాయకుడు కృష్ణం రఘు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో సామాజిక సేవకు మరో అడుగు

## కోయ రాంబ్రహ్మం చౌదరి లక్ష రూపాయల విరాళం

నందిగామ ఎల్లో సింగం

పట్టణానికి చెందిన కోయ రాంబ్రహ్మం చౌదరి (చిన్న బాబు) సామాజిక సేవలో తన వంతు కృషి చేస్తూ మరోసారి హృదయవంతమైన చర్యకు పూనుకున్నారు. నందిగామలోని గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో షెడ్ల నిర్మాణం కోసం ఆయన శనివారం నాడు ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య కోయ రాంబ్రహ్మం చౌదరి గారి ఈ ఉదార సహకారాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రి షెడ్ల నిర్మాణం ద్వారా రోగులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని, ఇటువంటి విరాళాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని ఆమె కొనియాడారు. కోయ రాంబ్రహ్మం చౌదరి గారి ఈ చర్య స్థానిక సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని, ఇతరులను కూడా సామాజిక సేవలో పాల్గొనేలా ప్రేరేపిస్తుందని ఆమె అన్నారు. కోయ రాంబ్రహ్మం చౌదరి మాట్లాడుతూ, నందిగామ పట్టణ ప్రజల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఆసుపత్రి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా స్థానికులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ఈ చిన్న ప్రయత్నం ద్వారా సమాజానికి ఏదో ఒక విధంగా సహాయపడగలిగితే తనకు ఆనందంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం నందిగామ పట్టణంలో సామాజిక సేవకు ఒక కొత్త అధ్యాయాన్ని జోడించింది. కోయ రాంబ్రహ్మం చౌదరి గారి ఈ విరాళం ద్వారా ఆసుపత్రిలో షెడ్ల నిర్మాణం వేగవంతం కానుంది, ఇది రోగులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించనుంది. స్థానికులు



కూడా ఈ చర్యను స్వాగతిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత పెరగాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ గవర్నమెంట్ టివిఆర్ ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, స్థానిక కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు

## నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ కి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు



నందిగామ : ఎల్లో సింగం

నందిగామ పట్టణం లొ కాకాని నగర్ నందు నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా నూతనముగా నియమితులైన అమ్మినేని జ్వాలా ప్రసాద్ గారు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అమ్మినేని జ్వాలా ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ నందిగామ రూమ్స్ నిర్మాణం కొరకు 1 లక్ష రూపాయలు సహాయము



నందిగామ ఎల్లో సింగం

ఏరియా హాస్పిటల్ నందిగామ రూమ్స్ నిర్మాణం కొరకు 1 లక్ష రూపాయలు సహాయము అందించిన కోయ రామబ్రహ్మం చౌదర్ గత కొన్ని సంవత్సరాల క్రితం నందిగామ పాత బస్టాండ లో కోయ చౌదరి పేరుమీద హొటల్ నడిపించిన తదుపరి వ్యాపారం నిమిత్తం హైదరాబాద్ వెళ్లిన వ్యాపారవేత్త చౌదరి కుమారుడు రామబ్రహ్మం చౌదరి నందిగామ ఏరియా హాస్పిటల్ కొత్త హాస్పిటల్ నిర్మాణం కొరకు రోగులు ఇబ్బంది పడకుండా రూమ్స్ నిర్మాణం కొరకు లక్ష రూపాయల విరాళం నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ద్వారా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు అందచేయటం జరిగింది వారికి ధన్యవాదాలు తెలియ జేసిన తంగిరాల సౌమ్య చైర్మన్ నాగేశ్వరరావు

# చేనేత ఉద్యమ సూరీడు “ప్రగడ కోటయ్య’

**-చీరాలలో ఘనంగా ప్రజాబందు ప్రగాఢ కోటయ్య జయంతి.**

**-ప్రగాఢ కోటయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుర్పించినా ఎమ్మెల్యే కొండయ్య .**

చేనేత రంగం పరిరక్షణ కోసం అహర్నిశలు ఆరాటపడి ఉద్యమ భావజాలంతో చేనేత రంగాన్ని నూతన పుంతలు తొక్కించిన ఘనత స్వర్గీయ ‘ప్రగడ కోటయ్య’ కై దక్కుతుందని చీరాల ఎమ్మెల్యే %వీవీ%కొండయ్య అన్నారు. శనివారం ప్రజాబంధు పగడ కోటయ్య జయంతి సందర్భంగా చీరాల మున్సిపల్ కార్యాలయంలో పగడ కోటయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా పగడ కోటయ్య చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కొండయ్య ,మున్సిపల్ చేర్మెన్ మించాల సాంబశివరావు,వైస్ చేర్మెన్ పొత్తూరి సుబ్బయ్య పలువురు కౌన్సిల్ సభ్యులు పూలమాలలు వేసి ఘూనా నివాళ్లర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ పగడ కోటయ్య కేవలం చేనేత రంగ అబివృదికై గాక రైతాంగ ,బడుగుబలహీన వర్గాల అభ్యునతకి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి సరసమైన ధరలకు నూలు అందించాలనే ఉద్దేశంతో 11 చోట్ల సహకార నూలు మిల్లులు పగడ కోటయ్య చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కొండయ్య ,మున్సిపల్ చేర్మెన్ మించాల సాంబశివరావు,వైస్ చేర్మెన్ పొత్తూరి సుబ్బయ్య పలువురు కౌన్సిల్ సభ్యులు పూలమాలలు వేసి ఘూనా నివాళ్లర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే



కొండయ్య మాట్లాడుతూ పగడ కోటయ్య కేవలం చేనేత రంగ అబివృదికై గాక రైతాంగ ,బడుగుబలహీన వర్గాల అభ్యునతకి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి సరసమైన ధరలకు నూలు అందించాలనే ఉద్దేశంతో 11 చోట్ల సహకార నూలు మిల్లులు స్థాపించిన విషయాన్నిఎమ్మెల్యే కొండయ్య ఈసందర్భంగా ప్రత్యేకంగా గుర్తుచేశారు . స్థాపింపచేశారన్నారు. జీవితాంతం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అవిశ్రాంత పోరాటం చేసిన ప్రగడ కోటయ్య ,,, చేనేత రంగ అభ్యున్నతికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు .నాటికీ,నేటికీ వ్యక్తిగతంగానూ ,రాజకీయంగానూ అయన స్ఫూర్తితో ముందుకుసాగుతామన్నారు .ప్రజాబంధు ప్రగడ కోటయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించండి

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**పాకాల జూలై 27/ఎల్లో సింగం**

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల మండలం ఆదేనపల్లి పంచాయతీ పులివర్తివారి పల్లెలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, మండల సీనియర్ నాయకులు, గ్రామకమిటీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ మరియు బూత్ ఇంచార్జిలతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమావేశం.పాకాల మండలంలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన విధానం పై నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే.మండలంలోని కూటమి ప్రభుత్వం నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరిని ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటా అని తెలిపిన ఎమ్మెల్యే .మండలంలో కొన్ని పంచాయతీలలో సెల్ టవర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు .మండలంలో కొత్త సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్, త్రాగునీరు,ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను,తారు రోడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఉపాధి హామీ పథకంలో ఎన్ ఆర్.జి.ఎస్ ద్వారా నూతన పథకాలు అవగాహనపై నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఏ. పి. డి.పార్టీలకు అతీతంగా మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.మండలంలోని ప్రతి పంచాయతీలో స్మశాన వాటికలు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది.మండలంలో నూతన అంగన్వాడీలు, అంగన్వాడీ భవనాలు చిన్న చిన్న మరమత్తులకు జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తాం.పాకాల మండలంలోని చెరువులను అనుసంధానం చేసి గాలేరు నగరి నీళ్లనుదామల చెరువు గుండగుట్లపల్లి వద్ద నిర్మించిన వాటర్ స్టోరేజ్ ద్వారా 0.2 టీఎంసీ నీళ్లను పాకాల మండలంకు వచ్చే విధంగా జిల్లా కలెక్టర్, అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపడం జరిగింది త్వరలనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటా.పాకాల పట్టణంలో డ్రైనేజ్, వాటర్, ఇతర సమస్యలను త్వరలనే పరిస్కరిస్తా. మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నాయకులందరూ కలిసి కట్టుగా చేయాలి. ముఖ్యంగా మండలం లోని ప్రజలకు రేషన్ కార్డు, ఇన్కమ్ సర్టిఫికెట్, కాస్ట్ సర్టిఫికెట్ ఆయాపంచాయతీ నాయకులు



దగ్గరుండి ప్రజల సమస్యలను పరిష్కరించాలి అని తెలిపిన ఎమ్మెల్యే .అనంతరం కూటమి ప్రభుత్వంనాయకులు, కార్య కర్తలు వారివారి పంచాయతీలోని సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే .చిన్న చిన్న సమస్యలను త్వరగతన పూర్తి చేయాలని అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే .మండలంలో ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది కొరతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన నాయకులు, కార్యకర్తలు.పై సమస్యను త్వరితగతినపరిష్కరిస్తానని తెలిపిన ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం- బొబ్బా గోవర్ధన్

**చల్లపల్లి :జులై 26::ఎల్లో సింగం న్యూస్**



చల్లపల్లి మండలం రామానగరంలో సుపరిపాలనకు తొలి ఏడాదిలిరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని టీడీపీ సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు.చల్లపల్లి మండలం రామానగరం 82వ బూత్ లో సుపరిపాలనకు తొలి ఏడాది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ, కూటమి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుకు కృషిచేస్తోందన్నారు. అభివృద్ధి పనులు వేగవంతం చేస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, యువతకు ఉద్యోగాల కల్పన, పీ4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని వివరించారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా అగస్టు 15వ తేదీ నుంచీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్, టీఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రావి చిట్టి, వాణిజ్యం విభాగం నేత ఘంటసాల కన్నయ్య, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, లీగల్ సెల్ నాయకులు కొడాలి మురళి, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాముల స్వప్న, క్లస్టర్ ఇంఛార్జి మల్లంపల్లి శివరామకృష్ణ, నీటిసంఘం అధ్యక్షుడు గొరిపర్తి సుబ్బారావు, నేతలు బోలెం సాయిబాబు, బి.కనకదుర్గ, షేక్ నభీ ఘోరి, దిల్షాద్ నజరానా, కోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీగా పదోన్నతి పొందిన దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ బి.అశోక్ ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 26(ఎల్లో సింగం ప్రతినిధి:**



మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్ధవంతంగావిధులు నిర్వర్తించి నందులకు గాను దుమ్ము గూడెం సిఐగా విధులు నిర్వర్తిస్తున్న బి.అశోక్ కి డిఎస్పీగా పదోన్నతిని కల్పిస్తూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ని ఎస్పీ కార్యాలయంలో ఈ రోజు ఇన్స్పెక్టర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కొత్తగా పీవీకే 5గని ఏజెంట్ గా విధులలోకి చేరిన రామ్ బరోస్ మహతో ఘనంగా సన్మానిచ్చిన ఐ ఎన్ టీ యు సి నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జులై 26( ఎల్లో సింగం ప్రతినిధి:**



పీవీకే 5 గనిలో కొత్తగా విధులలో చేరిన ఏజెంట్ రామ్ బరోస్ మహాతో గారిని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ గారి ఆఫీస్ లో ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏజెంట్ గారిని కలసిపూల బొకే, శాల్వతో ఐ ఎన్ టీ యు సి నాయకులు సత్కరించడం జరిగినది. ఈసందర్బంగా మైన్ కోసం చర్చిస్తూ 72సంవత్సరాల నుండి నడుస్తున్న అతి పురాతనమైన మైన్ లో యువ కార్మికులతోపాటు అనుభవం గల సీనియర్ కార్మికులు సేఫ్టీ తో పాటు ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ నీ పెంచడంలో దోహద పడతారని ఏజెంట్ గార్కి తెలపడం జరిగినది. అదేవిదంగా మానేజ్మెంట్ సైడ్ నుండి అండర్ గ్రౌండ్ లో వున్న పని ప్రదేశాలలో సేఫ్టీ, వెంటిలేషన్, మంచినీటి సౌకర్యాలతో పాటు పనికి అవసరమైన పని ముట్లను కార్మికులకు అందుబాటులో ఉంచాలని అదేవిదంగా గతంలో పనిచేసిన ఏజెంట్లు గని జీవిత కాలాన్ని పెంచడంలో కృషి చేసారని మీరుకూడా అదేవిదంగా కృషి చేయాలనీ ఏజెంట్ ను కోరడం జరిగినది.ఐ ఎన్ టీ యు సి యూనియన్ నుండి అన్నివిషయాలలో సహాయసహకారాలు అందిస్తామని ఏజెంట్ కు తెలడం జరిగినది.కార్యక్రమం లో పాల్గొన్నవారు పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వర్ రావు, సెంట్రల్ కౌన్సిల్ మెంబెర్స్ సకినాల సమ్మయ్య, మల్లారపు కొమరయ్య,వర్కమెన్ ఇన్స్పెక్టర్ జి నవీన్,సేఫ్టీ కమిటీ మెంబెర్ సాయిప్రసాద్ ఓ ఎం, మైన్స్ కమిటీ మెంబెర్ ఘన్ శ్యామ్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వల్లలా సాంబమూర్తి, ఐ ఎన్ టీ యు సి నాయకులు షబ్బీర్, రంగినేని వెంకటేశ్వర్లు, రామారావు, రామస్వామి, రఘు, వీరాస్వామి, సోమయ్య, రమేష్, పవన్, రహీం,వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు 114,115 వ బూత్ లలో సుపరిపాలన లో - తొలి అడుగు



**కైకలూరు ఎల్లో సింగం ప్రతినిధి:**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు 114,115 వ బూత్ లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు - విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా పసుపులేటి వీరబాబు సన్మానం కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం జులై 26 (ఎల్లో సింగం ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైనందుకు ఘన సన్మానం చేశారు. అలాగే బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ ఒక బీసీ నాయకుడికి అవకాశం ఇవ్వటం చాలా మంచి పరిణామం అని అలాగే అన్ని పార్టీలలో బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ ఒక బీసీ నాయకుడికి అవకాశం ఇవ్వటం చాలా మంచి పరిణామం అని అలాగే అన్ని పార్టీలలో కూడా బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు.



# పీ4 లో భాగంగా మహిళలచే తృప్తి క్యాంటీన్ల నిర్వహణ

**-పంజా సెంటర్ లో తృప్తి క్యాంటీన్లు ప్రారంభం**

**-తృప్తి క్యాంటీన్లలో డ్వాక్రా మహిళలచే రుచికరమైన ఆహారం**

**-డ్వాక్రా మహిళలను ఎంటర్ ప్రెన్యూర్స్ గా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**-ఎస్.సురేష్ కుమార్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి**



విజయవాడ,
రాష్ట్రంలోని పేద మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. శనివారం వన్ టౌన్ పంజా సెంటర్ లో తృప్తి క్యాంటీన్ ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్ఎమ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలగా ప్రోత్సహించేందుకు 'తృప్తి' క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 750 క్యాంటీన్లను ప్రారంభించను న్నామన్నారు. ఇప్పటికే నెల్లూరులో తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే అది దిగ్విజయంగా రోజుకు రూ. 10,000-15,000 వరకు ఆదాయం డ్వాక్రా మహిళలకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 వేల మంది మెప్మా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మాకు లక్ష్యాన్ని ఇచ్చారని అందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డ్వాక్రా మహిళలకు తృప్తి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అందిస్తున్నామన్నారు. నెల్లూరులో తొలి క్యాంటీన్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. తక్కువ ధరలకే ప్రజలకు భోజనం అందించడంతో పాటు మహిళలకు ఉపాధి కల్పించడమే ఈ క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమన్నారు. పట్టణ ప్రాంతాల్లో 28 లక్షల డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా చేయూతను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల రూ. 10 లక్షలు కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేస్తూ, డ్వాక్రా మహిళల జీవనోపాధులు పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరలకే ప్రజలకు ఆహారం అందించే లక్ష్యంతో తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. నగరంలో మరికొన్ని చోట్ల కూడా అన్న క్యాంటీన్ల మాదిరిగా తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. జీఎస్టీ తో కలుపుకుని ప్రాజెక్ట్ వ్యయం రూ. 14,51,400 అవుతుందన్నారు. ఇందులో 75% డ్వాక్రా మహిళలు, 25% సారాస్ ఏజెన్సీ లోన్ ద్వారా సమకూర్చుతారన్నారు. ఆదాయం కూడా అదేవిధంగా పొందుతారన్నారు. నలుగురు మహిళా సభ్యులను ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి క్యాంటీన్లను అప్పగిస్తారన్నారు. క్యాంటీన్ నిర్వహణ కోసం కంటెయినర్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పరోక్షంగా మరికొందరికి కూడా ఉపాధి లభిస్తుందన్నారు. వంట చేయడం, నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ అందిస్తామన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఆహారాన్ని తనిఖీ చేసి సూచనలు ఇస్తారన్నారు.. వినియోగదారుల అభిప్రాయాలను తెలుసుకొని క్యాంటీన్లను సమర్థవంతంగా నడిపిస్తారన్నారు. కష్టమర్లకు సంతృప్తి కలిగేలా ఆహారాన్ని అందిస్తారన్నారు. ఈ క్యాంటీన్లను ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకుకస్టమర్లకు సంతృప్తి కలిగేలా ఆహారాన్ని అందిస్తారన్నారు. ఈ క్యాంటీన్లను ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు చేస్తారన్నారు. సారా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ పార్టనర్ జే. సాయినాథ్ వీటి నిర్వహణా బాధ్యతలు చూస్తారన్నారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక ఉద్యోగి ఉండాలనే ముఖ్యమంత్రి కార్యాచరణకు అనుగుణంగా తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. 30,000 మంది డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా ఎదిగేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఫుడ్ సెక్టార్ లో మహిళలకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. తృప్తి క్యాంటీన్ల ప్రారంభంతో డ్వాక్రా మహిళలు కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నారన్నారని, వారు మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్ఎమ్ మాట్లాడుతూ నగరంలో 11 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయని, వీటికి అనుగుణంగా డ్వాక్రా మహిళలతో నేడు తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. ఈ క్యాంటీన్లలో రకరకాల ఫుడ్ ఐటెమ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీటిని తీసుకొస్తున్నమన్నారు. నగరంలో ఇంకా రెండు తృప్తి క్యాంటీన్లు రాబోతున్నాయన్నారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అందించిన రూ. 10,88,550 లోన్ చెక్ ను డ్వాక్రా మహిళలకు అందించారు. కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు రీజినల్ మేనేజర్ హర్జిత్ సింగ్, డ్వాక్రా మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛత ప్రతిఒక్కరి జీవన విధానంలో ఒక భాగం కావాలి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**- రాజమహేంద్రవరానికి ప్రామిసింగ్ స్వచ్ఛ షెహర్ అవార్డు రావడం గర్వకారణం**

**- ఎమ్మెల్సీ సోము వీర్రాజు**

**-ఆరోగ్యకర రాజమహేంద్రవరం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత**

**-ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**-స్వచ్ఛత ప్రతి ఒక్కరి జీవన విధానం భాగం కావాలని జిల్లా కలెక్టర్, కమిషనర్ పి.ప్రశాంతి పిలుపు ఇచ్చారు.**



రాజమహేంద్రవరం,
శనివారం సాయంత్రం స్థానిక వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం వేదికగా నగరానికి ప్రతిష్టాత్మక 'ప్రామిసింగ్ స్వచ్ఛ్ షహర్ అవార్డు' వరించడంతో ఉత్తమ కార్మికులు అధికారుల సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ లు ముఖ్య అతిథిగా పాల్గొనగా.. తొలుత జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ.. 2024-25 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులలో రాజమహేంద్రవరం పారిశుధ్య నిర్వహణ విషయంలో అత్యుత్తమ పనితీరు కనబరచడం సంతోషదాయకమన్నారు. దీనికి కారణమైన పారిశుద్ధ్య కార్మికులకు అభినందనలు తెలియజేశారు. పశ్చిమ దేశాలు గమనించినట్లయితే రోడ్లు, డ్రెయిన్లు ఎంతో పరిశుభ్రంగా ఉంటాయని, కానీ ఇక్కడ రోడ్లపైన చెత్త, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు నిత్యం దర్శనమిస్తుంటాయన్నారు. ఒక బాధ్యతగల పౌరుడిగా రోడ్లపైన, కాలువలలో చెత్త వేయకపోవడం పారిశుద్ధ్య కార్మికులకు మనం ఇచ్చే నిజమైన గౌరవమని కలెక్టర్ అన్నారు. అలాగే భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు ఎక్కడికి అక్కడే వదిలేయకుండా.. నగర పాలక సంస్థ నిర్దేశించిన ప్రదేశంలో పడవేయడం ద్వారా ఆ ప్రాంతంలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచుకోవచ్చన్నారు. నగరంలో ఫౌంటెన్ల నిర్మాణం వెనుక కూడా ఒక కారణం ఉందని. ఈ ఫౌంటెన్లు వెదజల్లే నీరు వలన దుమ్మును తగ్గించడం ద్వారా రహదారులను డస్ట్ ఫ్రీగా ఉంచేందుకు దోహదపడతాయన్నారు. మరోవైపు రానున్న పుష్కరాల నేపథ్యంలో రాజమహేంద్రవరం లక్షలాది మంది భక్తులకు ఆతిథ్యం ఇవ్వనుందని.. ఇటువంటి తరుణంలో స్వచ్ఛ రాజమహేంద్రవరాన్ని నిర్మించుకోవలసిన ఆవశ్యకత , బాధ్యత మనందరిపై ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవడం ద్వారా మనం కలలు కన్న రాజమహేంద్రవరాన్ని నిర్మించుకోగలమన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. వాజ్ పేయి హయాంలో కర్మచారి కార్మికుల చేత మలమూత్రాలు ఎత్తించకూడదని చట్టం చేశారని గుర్తు చేశారు. మరలా ప్రధానిగా మోదీ బాధ్యతలు తీసుకున్న తర్వాత దేశం స్వచ్ఛ భారత్ దిశగా ముందుకు పయనిస్తోందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల పాదాలను ప్రధాని మోదీ కడిగిన తర్వాత పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రజల ఆలోచన విధానం పూర్తిగా మారిపోయిందని ఎమ్మెల్సీ అన్నారు. ప్రస్తుతం మన దేశం జపాన్ కన్నా ఆర్థికంగా మిన్నగా ఉన్నప్పటికీ.. పారిశుద్ధ్యంలో మాత్రం వెనకబడి ఉన్నామని పేర్కొన్నారు. కనుక ప్రజలు పారిశుద్ధ్య కార్యక్రమాలలో వ్యక్తిగతంగా భాగస్వామ్యం పంచుకుంటేనే అటు దేశం, ఇటు నగరం మరింత సుందరీకరణ దిశగా అడుగులు వేస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజమహేంద్రవరం నగరానికి ప్రతిష్టాత్మక ప్రామిసింగ్ స్వచ్ఛ షెహర్ అవార్డు రావడం గర్వకారణ మన్నారు. గత మూడేళ్లలో చూసుకుంటే 2022 లో 97 వ స్థానం., 2023 లో 59 వ స్థానంలో ఉన్న మన రాజమహేంద్రవరం నగరం 2024 లో దేశంలో ర్యాంకింగ్ లో 19 వ స్థానానికి చేరుకోవడం సంతోష దాయకమన్నారు. 2025 లో మొదటి స్థానం సాధించవ్యక్తిగతంగా భాగస్వామ్యం పంచుకుంటేనే అటు దేశం, ఇటు నగరం మరింత సుందరీకరణ దిశగా అడుగులు వేస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజమహేంద్రవరం నగరానికి ప్రతిష్టాత్మక ప్రామిసింగ్ స్వచ్ఛ షెహర్ అవార్డు రావడం గర్వకారణ మన్నారు. గత మూడేళ్లలో చూసుకుంటే 2022 లో 97 వ స్థానం., 2023 లో 59 వ స్థానంలో ఉన్న మన రాజమహేంద్రవరం నగరం 2024 లో దేశంలో ర్యాంకింగ్ లో 19 వ స్థానానికి చేరుకోవడం సంతోష దాయకమన్నారు. 2025 లో మొదటి స్థానం సాధించే దిశగా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టవలసిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఇందులో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని చెప్పారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టం వర్ణణాతీతమని.. వారికి నీటి మునిగే ప్రాంతాల సమస్యను తగ్గించగలిగితే స్వచ్ఛ్ సర్వేక్షణ్ లో రాజమహేంద్రవరం నగరాన్ని మొదటి స్థానంలో నిలుపు తారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని.. వీఎల్ పురం జక్కంపూడి రామ్మోహన్ రావు వీధిలోని మేజర్ డ్రెయిన్ లో డీసిల్టింగ్ చేసిన తరుణంలో దాదాపు 10 మినీ వ్యాన్ ల ప్లాస్టిక్ వ్యర్థాలు వచ్చాయని ఎమ్మెల్యే అన్నారు. డ్రెయిన్ల వ్యవస్థను మెరుగు పరచేందుకు ఈ ఏడాది దాదాపు రూ. 40 నుంచి రూ.50 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలియ చేశారు. అలాగే పుష్కర పనులలో భాగంగా మరికొన్ని పనులకు అంచనాలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఒకప్పుడు వీరభద్రనగర్లో వర్షం పడితే రెండు గంటల పాటు రోడ్లపైన నీరు నిలిచిపోయి ఉండేదని.. కానీ ఇప్పుడు భారీ వర్షం కురిసినాండు గంటల పాటు రోడ్లపైన నీరు నిలిచిపోయి ఉండేదని.. కానీ ఇప్పుడు భారీ వర్షం కురిసినా 15 నిమిషాలలో నీరు వెళ్లిపోతోందని తెలిపారు. అలాగే ఆరోగ్యకర రాజమహేంద్రవరం నిర్మాణం ప్రతిఒక్కరి బాధ్యత కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మరోవైపు రాష్ట్రంలో మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు రూ.3 వేల చొప్పున వేతనం పెంచడం హర్షణీయమని ఎమ్మెల్యే అన్నారు. అలాగే విధులు నిర్వర్తిస్తూ మరణించిన పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇప్పించే దిశగా కూడా తాము కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం పలువురు పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు , అడిషినల్ కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకట రమణ, సెక్రటరీ శైలజీ వల్లి, ఎంహెచ్ఓ వి. వినూత్న, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు సారధ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం

## రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్



రంపచోడవరం జూలై 26 (ఎల్లో సింగం ప్రతినిధి): ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు అక్కడ నాయకులను ప్రోత్సహించడంలో కూడా తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్నా విషయం మరోసారి స్పష్టమైందనీ రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష విజయభాస్కర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.. ఆమె మాట్లాడుతూ వెనకబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతిరాజునీ గోవా గవర్నర్ గా పదవి రావడం.. కింజరపు రామ్మోహన్ నాయుడుకి కేంద్ర విమానయన మంత్రులు చేయడం సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిసేఅప్పలనాయుడు ఎంపీ గాచేయడం తెలుగుదేశం పార్టీకేసాధ్యమన్నారు.. అంతే కాకుండా అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం లాంటిదని.. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు ఆలయాలకు వేల ఎకరాలు ధర దత్తం చేసిన అశోక్ గజపతిరాజుని గత వైసిపి ప్రభుత్వం మానసికక్షోభ కు గురిచేసింది అన్నారు.నీతినిజాయితీలకునిలువు టద్దంలో ఉన్న అశోక్ గజపతిరాజుని అక్రమ కేసులు పెట్టి వేధించడంతోపాటు వెధవ, యూజ్లెస్ ఫెలో, అంటూ అవమానించారన్నారు.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడి నాయకులకు గౌరవం ఇవ్వలేదనిగత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడి నాయకులకు గౌరవం ఇవ్వలేదని ఇక్కడ ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు.. గత టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమెసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టిసిఎస్, కాగ్నిజంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయన్నారు. విశాఖలో ఐటీసేజ్, ఎన్ టి పి సి గ్రీన్, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్ విశాఖ రైల్వే జోన్ ఇలా ఉత్తరాంధ్రకు ఒక్క ఏడాదిలోనే సాధించారనీ.. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆదరణ అభిమానానికి నిదర్శనం అని ఈ సందర్భంగా కొనియాడారు...

## సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఏ పి ఎస్ ఆర్ టీ సీ ఉపఅధ్యక్షులు



ఎల్లో సింగం కుప్పం 26 జులై

కుప్పం నియోజకవర్గం కుప్పం మండలం నడుమూరు పంచాయతీ రాంబాదునూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాను. భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాను. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చాను.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం క్లస్టర్ ఇంచార్జి శ్రీనివాసులు క్లస్టర్ కో ఇంచార్జి వెడి యూనిట్ ఇంచార్జి శరవణ బూత్ ఇంచార్జి వెంకటేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు.

## కైకలూరు 114,115 వ బూత్ లలో సుపరిపాలన లో తొలి అడుగు 4.1 కార్యక్రమం



కైకలూరు ఎల్లో సింగం

కైకలూరు మండలం కైకలూరు 114,115 వ బూత్ లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు – విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ – మాజీ మంత్రి వర్యులు – కైకలూరు నియోజకవర్గ పెద్దాయన – శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో – తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం

## ఇందుకూరు పేట సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు



రంపచోడవరం జులై 26(ఎల్లో సింగం ప్రతినిది): అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవి పట్నం మండలంలో డి రవిలంక, పరగసాని పాడు, బోడి గూడెం గ్రామాల్లో శుక్రవారం నాడు జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇందుకూరు పేట సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు పాల్గొన్నారు. అనంతరం టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాగపు బాబురావు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని ఈ సందర్భంగా తెలియజేసారు. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందించడానికి ప్రభుత్వ కాసరత్తు చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ మీడియా కోర్డనేటర్ కేశవరపు చంద్ర కుమార్(పండు), బూత్ కన్వీనర్ కంగల కళ్యాణి,నాగులపల్లి రామలక్ష్మి,రాజుబాబు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



భద్రాద్రి కొత్తగూడెం జులై 26 ఎల్లో సింగం ప్రతినిధి: పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలిఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కడపు నాగేశ్వరరావు కు ఎంపీ కేశినేని శివనాథ్ పరామర్శ



విసన్నపేట ఎల్లో సింగం

తిరువూరు వ్యవసాయం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుక్కడపు నాగేశ్వరరావును విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పరామర్శించారు. ఇటీవల కుక్కడపు నాగేశ్వరరావు తల్లి సుశీలదేవి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎంపి కేశినేని శివనాథ్ విసన్నపేట పట్టణంలోని కుక్కడపు నాగేశ్వరరావు నివసానికి శనివారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తో కలిసి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియపర్చారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు, టిడిపి నాయకులు కంభంపాటి బద్రి, అనుమోలు శివబాలాజీ, నాళ్ళా సురేంద్ర,గుడిమెట్ల రాము, నాగుబండి సత్యం, గరిమెళ్ళ లోకేష్,కుక్కడపు రాము, వెంపాటి వేమన, మురుగుల ప్రసాద్, సాంబారు నాగలక్ష్మి, బిజెపి నాయకులు గంగిశెట్టి మధు లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# అశోక్ గజపతి రాజుకు రాజ్య అధికారం

**-విజయనగరం జిల్లాకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం,**

**-ఉత్తరాంధ్ర ప్రజలపై చంద్రబాబు నాయుడుకు ఎంత అభిమానం ఉందో మరో మారు చాటి చెప్పారు,**

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై26

యావత్ భారత దేశంలో పరిచయం లేని వ్యక్తి మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు విజయనగరం జిల్లా వాసులకు ఎంతో గర్వకారణం అని శృంగవరపుకోట శాసనసభ సభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు, శనివారం ఉదయం ఎల్ కోట మండల కేంద్రంలో గల టిడిపి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1983 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటివరకు విజయనగరం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అంటే అశోక్ గజపతి రాజు అశోక్ గజపతి రాజు అంటే తెలుగుదేశం పార్టీ అనే విధంగా ఉండటమే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రమంత్రిగా కేంద్ర మంత్రిగా పదవులను చేసి తన రాజకీయ జీవిత కాలంలో ఎటువంటి మరక లేకుండా రాజకీయాలకు రోల్ మోడల్ గా నిలిచిన అశోక్ గజపతిరాజు లాంటి వ్యక్తి నేడు గోవా గవర్నర్గా నేడు ప్రమాణస్వీకారం చేయటం విజయనగరం జిల్లా పేరు వినిపించడం గర్వకారణం అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలపై ఎంత అభిమానం ఉందో అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్ గా పదవి రావడం కించరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర విమానయ శాఖ మంత్రి చేయడం సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పల నాయుడు, ఎంపీ చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యం ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలను దారాదత్తం చేసిన అశోక్ గజపతిరాజు గారిని గత వైసీపీ ప్రభుత్వం మానసిక ఒత్తిడికి గురిచేసి అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేసి అక్రమ కేసులు పెట్టి వేధించడంతో పాటు అవమానీయ వాక్యాలు వాడారని అటువంటి వారిని కూడా ఏరోజు దూషించే ప్రయత్నం చేయలేదని అన్నారు గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఉత్తరాంధ్రాలను దోచుకోవడమే తప్ప ఇక్కడ నాయకులకు గౌరవం ఇవ్వలేదు... ఇక్కడ ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదు... గత టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసింది... కానీ



నేడు ముఖ్యమంత్రి శ చంద్రబాబునాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పనులను దూసుకుపోతుందని ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టిసిఎస్ కాగ్నిజెంట్ గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయని విశాఖలో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్,భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్,విశాఖ రైల్వే జోన్ ఇలా ఒక్క ఏడాదిలోని సాధించారు... ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై ఉత్తరాంధ్ర ప్రజల ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు చూపిస్తున్న ఆదరణ అభిమానానికి నిదర్శనమని తెలిపారు.

## పద్మావతి మహిళా హిందూ కలశాలలో ఘనంగా విజయ కార్గిల్ దివాస్

మచిలీపట్నం జులై 26::ఎల్లో సింగం న్యూస్

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడ మంత్రిత్వ శాఖ, మేరా యువభారత్ మై భారత్ ఆధ్వర్యంలో విజయ కార్గిల్ దివాస్ కార్యక్రమం ను శనివారం మచిలీపట్నం పద్మావతి మహిళా కళాశాల నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజి ఆర్మీ మేజర్ సుబ్రహ్మణ్యం, అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ, నగర డి.ఎస్.పి రాజా పాల్గొన్నారు. మొదటిగా ఈ కార్యక్రమంలో కార్గిల్ యుద్ధం లొ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పదవి విరమణ పొందిన మాజీ మేజర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కార్గిల్ అనేది చరిత్రలో లిఖించిన గొప్ప విజయమని 524మంది సైనికులు ప్రాణాలను అర్పించి, భారత విజయాన్ని స్వర్ణ అక్షరాలతో లిఖించిన అమరవీరులన్నారు. మన దేశ జాతీయ పథకాన్ని యుద్ధ విజయంతో గర్వంగా ఎగిరేలా చేశారన్నారు. ఈనాటి విద్యార్థులు అందరూ చిన్నతనం నుండే దేశభక్తిని అలవర్చుకోవాలని సైనిక శిక్షణ క్రమశిక్షణ వంటి అంశాలను అలవర్చుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా అడిషనల్.ఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాలలో విజయ కార్గిల్ దివాస్ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు, యువకులందరూ దేశ సైనికుల గురించి వారి యొక్క త్యాగాల గురించి ప్రతిరోజు తలుచుకొని వారి నుండి స్ఫూర్తి పొందాలన్నారు. మనం ఎంతో స్వేచ్ఛగా జీవించడానికి కారణం మన సైనికులే అని అన్నారు. మేజర్ సుబ్రహ్మణ్యం కు కళాశాల




యాజమాన్యం, మైభారత్ డిపార్ట్మెంట్ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ టి అన్నపూర్ణ, ఎన్జీవో శ్వేత అకూరి, తదితరులు పాల్గొన్నారు.

## చీరాల నియోజకవర్గ అభివృద్ధిపై మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష

- సమావేశానికి కలెక్టర్ జె. వెంకట మురళి, ఎమ్మెల్యే ఎం. కొండయ్య, జిల్లా అధికారులు హాజరు
- మెప్మా మహిళా సంఘాలకు రూ.6 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కుల పంపిణీ
- మొత్తం 30 మహిళా సంఘాలకు రుణాల మంజూరు
- కుప్పడం చీరాలకు “%ాణజ్రూ% అవార్డు” %-% చేనేత కళాకారులకు అంకితం చేసిన కలెక్టర్
- బాపట్ల, చీరాల, ఓడరేవు, సూర్యలంక ప్రాంతాల్లో %ాణజ్రూ% స్టాల్స్ ఏర్పాటు
- చీరాల మండలం దేవంగిపురిలో 26 ఎకరాల్లో హ్యాండ్లూమ్ పార్క్‌కు ప్రభుత్వం అంగీకారం
- హ్యాండ్లూమ్ పార్క్‌తో చేనేతకు ప్రోత్సాహం %-% కార్మికులకు అభివృద్ధి, గుర్తింపు
- పీఎం సూర్యఘర్, ముద్రా లోన్లలో లబ్దిదారులకు జాప్యం చేయొద్దు : కలెక్టర్ ఆదేశం
- బ్యాంకర్లు గడువుల్లోపే లోన్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలి
- చీరాల నియోజకవర్గంలో మొత్తం 8,405 బంగారు కుటుంబాలు
- అందులో 4వేల కుటుంబాలకు మార్గదర్శకులు అవసరం



- జీవితంలో ప్రతి ఒక్కరికి ఎవరో ఒకరి సహాయం అవసరం అవుతుంది : కలెక్టర్
- మార్గదర్శకులకు ప్రభుత్వం గుర్తింపు, గౌరవం కల్పిస్తుంది.
- చీరాలలో బంగారు కుటుంబాల కోసం మరి కొంతమంది మార్గదర్శకులు ముందుకు రావాలని విజ్ఞప్తి

## గోవా గవర్నర్ గా ప్రమాణ స్వీకారంచేసిన అశోక్ గజపతి రాజుకి

శుభాభినందనలు.తెలియజేసినతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు...



విజయనగరం ఎల్లో సింగం న్యూస్.

ఈరోజు చారిత్రాత్మక మైన రోజు. మన ప్రియతమ నాయకులు, మన విజయనగర ప్రజల గుండె చప్పుడు పూసపాటి వంశస్తులు శ్రీ అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్ గా నియమితులై ఈరోజు పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్నందున వారికి నా హృదయపూర్వక శుభాభినందనలు. మీరు ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని మీకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలి అని ఆ భగవంతుడిని కోరుకుంటూ మా గాజులరేగ ప్రజలు తరపున శుభాకాంక్షలు, ఇట్లు మీ ఇజ్జరోతు రవణ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు...

## చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి



వీరులపాడు మండలం , ఎల్లో సింగం

దాచవరం గ్రామంలో వారి స్వగృహం నందు మల్నీడి వెంకటేశ్వరరావు బి రాణి మనుమల మల్నీడి మధు దంపతుల కుమార్తె , కుమారుడు పుట్టినరోజు వేడుకలలో పాల్గొని చిన్నారులు మల్నీడి నిహాన్స్, నిహాన్సిక కు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# లక్కీ షాపింగ్ మాల్ ను ఆదరించండి

## షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో వేమిరెడ్డి





నెల్లూరు సిటీ జూలై 27/ఎల్లో సింగం

వస్త్రాభిమానులకు అతి తక్కువ ధరలలో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ నగర నడిబొడ్డున ప్రారంభమైన లక్కీ షాపింగ్ మాల్ ను నెల్లూరు ప్రజలు ఆదరించాలని వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని కనకమహల్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన లక్కీ షాపింగ్ మాల్ నూతన షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వేమిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మరో ముఖ్య అతిథి ప్రముఖ సినీనటి జబర్దస్త్ ఫేమ్ అనసూయతో పాటు టిడిపి రూరల్ ఇంచార్జ్ గిరిధర్ రెడ్డి తో కలిసి షాపింగ్ మాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం షాపింగ్ మాల్ లోని వివిధ విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రెడీమేడ్ మెన్స్ వేర్, కిడ్స్ వేర్ లేడీస్ సారీస్, వివిధ రకాల నూతన వెరైటీలు లక్కీ షాపింగ్ మాల్ లో లభ్యమవు తున్నాయన్నారు. సింహపురి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను అతి తక్కువ ధరలకే అందిస్తూ నూతన వస్త్ర వ్యాపార సంస్థ లక్కీ షాపింగ్ మాల్ను ప్రారంభించడం అతి తక్కువ ధరలకే అందిస్తూ నూతన వస్త్ర వ్యాపార సంస్థ లక్కీ షాపింగ్ మాల్ను ప్రారంభించడం అభినందనీయమన్నారు.షాపింగ్ మాల్ నిర్వాహకులు పదిమందికి ఉపాధి కల్పించే ఇటువంటి షాపింగ్ మాల్లు మరిన్ని ఏర్పాటు చేయాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కార్పొరేటర్లు, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బాల నటుడు బుల్లి రాజు సందడి చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు..

## మెరుగైన వైద్యం కోసం ఎల్. ఓ .సీ అందజేత

### -కూటమి నేతలతో కలిసి అందజేసిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్

విజయవాడ, జూలై 27/ఎల్లో సింగం



ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి ను (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. 35 వ డివిజన్ పెజ్జోని పేటకు చెందినఎస్ మల్లీశ్వరి(43) జెయింట్ సెల్ ట్యూమర్ ( కణితి)సమస్యతో బాధపడుతూ గుంటూరు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ఎన్డీఏ కార్యాలయంలో ఎల్. ఓ .సీ కొరకు దరఖాస్తు చేశారు. వారికి రూ3 లక్షల ఎల్.ఓ.సీ ను ఎన్డీఏ కూటమినేతల తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, డాక్టర్ హనుమంతరావు,అబ్దుల్ అజీజ్,బొల్లేపల్లి కోటేశ్వరరావు, మంగళపురి మహేష్, బ్రహ్మారెడ్డి, గడ్డిపాటి కిరణ్,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు దొడ్ల రాజా, కొల్లి దుర్గారావు, సప్పా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇళ్ల వద్దకే నిత్యవసర సరుకుల పంపిణీ

### ఆర్డీవో రాణి సుస్మిత



గోపాలపురం , జూలై 27/ఎల్లో సింగం

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి 65 ఏళ్లు నిండిన వృద్ధులు, దివ్యాంగులకు నిత్యవసర సరుకులు వారి నివాసాల్లోనే అందజేయడం జరుగుతోందని కోవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. శనివారం గోపాలపురం గ్రామంలో ఎంపిడివో కార్యాలయం వద్ద ఉన్న మేరీ జెస్సీ బాయమ్మ (వయస్సు: 71) ఆమె నివాసం వద్దనే నిత్యవసర సరుకులు ఆర్డీవో సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, ఆగస్టు 1 నుండి రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సి ఉన్నా, ప్రభుత్వం ఆదేశాల మేరకు ముందస్తుగా జూలై 26 నుండి 31 మధ్య వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే సరుకులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే అంతరిక్షంపై అవగాహన పెంచుకోవాలి

### -సాటిలైట్ సిటీ హై స్కూల్ నందు నిర్వహించిన అంతరిక్ష విద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట

రాజమహేంద్రవరం, జూలై 27/ఎల్లో సింగం



విద్యార్థి దశ నుండే అంతరిక్షంపై అవగాహన పెంచుకోవాలని, చదువుతోపాటు అనేక పరిజ్ఞాన విషయాలను తెలుసుకోవాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శనివారం రూరల్ మండలం సాటిలైట్ సిటీ హై స్కూల్ నందు సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష మరియు ముస్కాన్ సహకారంతో నిర్వహించిన (స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్) భవిష్యత్తు శాస్త్రవేత్తల కోసం అంతరిక్ష విద్య శిబిరానికి ఎమ్మెల్యే గోరంట్ల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ శిబిరం నందు సైన్స్ సిటీ స్పేస్ ఎడ్యుకేషన్ సీఈవో కేశినేని వెంకటేశ్వరరావు మరియు ముస్కాన్ సంస్థ నిర్వాహకులు ప్రదేశ్ దేవనాథ్ నేతృత్వంలో పాఠశాల విద్యార్థులకు టెలిస్కోప్, రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ, డ్రోన్లు వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రాథమిక అవగాహన కల్పించడమే కాకుండా, ఈ సాంకేతికతలు ప్రస్తుత కాలంలో ఎలా ఉపయోగ పడుతున్నాయో వివరిస్తూ ప్రాక్టికల్ డెమోస్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ స్పేస్ ఎడ్యుకేటర్లు విద్యార్థుల్లో విజ్ఞాన పరమైన ఆసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఆసక్తిగా ఈ సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకుంటున్నారని, ఈ క్యాంపు వారి భవిష్యత్తు కెరీర్ నిర్మాణానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మొదటి విడతగా రాష్ట్రంలో 10 జిల్లాలలో ఈ క్యాంపు నిర్వహిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, డీఈవో వాసుదేవరావు, డీఎస్ఓ నెహ్రూ, హెచ్ఎం ప్రశాంతి, ఎస్ ఎస్ ఎ పిడి ఎస్. సుభాషిని, నిచ్చెన కోళ్ళ సత్తిబాబు, దారా అన్నవరం, ఎమ్మెస్సార్ శ్రీను, గెద్దాడ కృష్ణ, వై.దుర్గారావు, బైరెత్తి సరోజిని, పింకే కోటేశ్వరరావు, పాలపర్తి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు దృష్టి సారించాలి

గుంటూరు , జూలై 27/ఎల్లో సింగం

అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని అన్న క్యాంటీన్లలో సమగ్ర మౌలిక వసతులు ఉండేలా నోడల్ అధికారులు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రధానంగా లైట్లు, త్రాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. క్యాంటీన్ పరిసరాల్లో సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, వర్కింగ్ కండిషన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా క్యాంటీన్ సిబ్బందికి సహకరిస్తూ, నిర్దేశిత విధానంలో ఆహారం తీసుకోవడం, తిన్న ప్లేట్ లు పెట్టడం చేయాలన్నారు.